


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి



శనివారం 1 మార్చి 2025 5 పేజీలు

### ఇంటర్ పరీక్షలకు

# పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### - సెల్ ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించొద్దు

### - పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. ఈ నెల 5వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఇంటర్ వార్షిక పరీక్షల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో సీ.ఎస్ శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, ఎలాంటి పొరపాట్లకు, కాపీయింగ్ కు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో సాఫీగా పరీక్షలను నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాల న్నారు. పరీక్షా కేంద్రాలలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లను అనుమతిం చకూడదని, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్ లతో పాటు కేంద్రాలను తనిఖీ చేసేందుకు వెళ్లే అధికారులు సైతం సెల్ ఫోన్ లు తీసుకెళ్లకూడదని ఆదేశించారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీలు చేసిన తరువాతనే లోనికి అనుమతించాల న్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, గట్టి పోలీస్ బందో బస్తును ఏర్పాటు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనం తరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులకు కీలక సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాలకు (మిగతా 2లో)





### మంజూరైన పనులను వెంటనే చేపట్టాలని

# ఎంపీడీవో తాహసిల్దారులకు ఆదేశం

### - అవసరం మేరకు ఉపాధీ హామీ కూలీల సంఖ్య పెంచాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలని, పనులు మంజూరై ప్రారంభించని వాటిని కన్వర్ట్ చేస్తూ సి సి రోడ్లు నిర్మించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. శుక్రవారం అధికారులతో కలిసి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం, సమగ్ర కుటుంబ సర్వే, గ్రామీణ ప్రాంతాల్లో పన్నుల వసూళ్లు, ఎల్.ఆర్.ఎస్., త్రాగునీటి సౌకర్యాలు, ఇందిరమ్మ ఇండ్లు అంశాలపై ఎంపీడీఓ లు, తహసీల్దార్లు, ఎంపీఒ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధిహామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని, కనీసం రోజుకి ప్రతీ గ్రామ పంచాయతీలో 50 మంది కూలీలు పనిచేసే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. ఇప్పటివరకు పనులు మంజోరై పనుకుప్రారంభించని వాటిని కన్వర్ట్ చేస్తూ సి సి రోడ్లు నిర్మించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, (మిగతా 2లో)



### మాక్లూర్ పీ.హెచ్.సీని

# ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

### - గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల సందర్శన

**సూర్య మాక్లూర్**

మండల కేంద్రంలో గల మాక్లూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.అలాగే ఎలియా తండాలో గల గిరిజన సంక్షేమ బాలికల మినీ గురుకుల పాఠశాలను సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు,రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలించి పీ.హెచ్.సీ నిర్వహణ తీరును గమనించారు. అన్ని రకాల ఔషధాలు సరఫరా అవుతున్నాయా అని ఆరా తీశారు. రక్తపోటు, డయాబెటిక్ పరీక్షలు ప్రతి రోజు సగటున ఎంత మందికి నిర్వహిస్తున్నారు.



రాపిడ్ టెస్ట్ కిట్లు అందు బాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వాక్సినేషన్ రూంను సందర్శించి శీతలీకరణ ఉంచిన వాక్సిన్ లను,స్టోర్ రూంలో మందుల గడువు తేదీలను పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణ,పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసు కోవాలని అధికారులకు సూచించారు. కనీసం రెండు రోజులకు ఒకసారి అయినా ఆసుపత్రి పరిసరాలు శుభ్రం చేసేలా సిబ్బందిని కేటాయించాలని స్థానిక మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు.స్థానికంగా అందు బాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను, సిబ్బందిని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ఎలియాతండాలో (మిగతా 2లో)



### జనజీవన స్రవంతిలోకి

# ఇద్దరు మావో సభ్యులు లొంగుబాటు

### - జిల్లా ఎస్పీ సింధు శర్మ వెల్లడి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోఅజ్ఞాతంలో ఉన్న ఇద్దరు మావోయిస్టు దళ సభ్యులు జిల్లా ఎస్పీ సింధు శర్మ ఎదుట లొంగిపోయారు. శుక్రవారం రోజున జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన (మిగతా 2లో)



### మేరు సంఘ సమస్యలను

# అసెంబ్లీలో ప్రశ్నిస్తా

2లో

### - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**





# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నాపత్రాలు తీసుకురావడం మొదలుకుని, పరీక్షలు ముగిసిన మీదట ఆన్సర్ షీట్లను నిర్దిష్ట పాయింట్ కు తరలించేంతవరకు ఎంతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి కేంద్రంలోనూ పరీక్షల నిర్వహణ తీరును చీఫ్ సూపరింటెండెంట్ లు నిశితంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లతో పాటు ఏ ఒక్కరు కూడా పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు తీసుకెళ్లకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షలు ప్రారంభం కావడానికి ముందే కేంద్రాలను సందర్శించి తాగునీటి వసతి, సరిపడా ఫర్నీచర్, టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేవా అన్నది పరిశీలించాలని తహశీల్దార్లకు సూచించారు. పరీక్షా సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో ఎస్.ఈ రవీందర్ కు సూచించారు. నిర్దిష్ట సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేర్చాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని అన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, వార్షిక పరీక్షలకు సంబంధించి వారికి ఏవైనా సమస్యలు, సందేహాలు ఉంటే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డీఐఈఓను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, అదనపు డీసీపీ బస్వారెడ్డి, డీఐఈఓ టి.రవికుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఇంచార్జ్ జిల్లా రిజిస్ట్రార్ రమేష్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, డీపీఓ శ్రీనివాస్, డీఈఓ అశోక్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, ట్రాన్స్కో ఎస్.ఈ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## మంజూరైన పనులను వెంటనే చేపట్టాలని

# ఎంపీడీవో తాహసిల్దారులకు ఆదేశం

(మొదటి పేజీ తరువాయి)

మంజూరైన పనులు ప్రారంభించి ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31 లోగా పనులు పూర్తిచేయని వాటిని కూడా కన్వర్ట్ చేసి సి సి రోడ్లు నిర్మించాలనీ సూచించారు. సమగ్ర కుటుంబ సర్వే ఈ రోజు వరకు వచ్చిన వాటిని ఆన్ లైన్ లో పొందుపరచాలని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోగా పెండింగులో నున్న ఏరియార్స్, రెగ్యులర్ పన్నులు వసూలు చేయాలని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. కింద వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. దినపత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు రిజాయిండర్ జారీ చేయాలని తెలిపారు. త్రాగునీటి సమస్యలు రాకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రైవేటు అద్దె బోరుబావులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్లను త్రాగునీటి సరఫరాకు అత్యవసర పరిస్థితులలో వినియోగించు కోవాలని తెలిపారు. ఓపెన్ బావుల్లో కోరినేషన్ చేయించాలని తెలిపారు. బోరుబావులు మరమ్మతులు చేయడానికి ఒక ఫిట్టర్ ను గ్రామ పంచాయతీ నిధులతో ఎంగేజ్ చేయాలని సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లో త్రాగునీటి సమస్యలు రాకుండా చూడాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు లబ్ధిదారుల జాబితాలను ఎంపీడీఓ లు పరిశీలించి పంపించాలని తెలిపారు. ప్రతీ మండలంలో డెమోయిన్ట్రేషన్ క్రింద ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, వాటిని త్వరగా నిర్మించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ ప్రభాకర్ ,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జడ్పీ సీఈవో చందర్, సిపిఓ రాజారాం, మున్సిపల్ కమీషనర్ లు, ఎంపీడీఓ లు, తహసీల్దార్లు, ఎంపీఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# మేరు సంఘ సమస్యలను అసెంబ్లీలో ప్రశ్నిస్తా

**సూర్య, నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జాతీయ టైలర్స్ డే సందర్భంగా ఆదర్శనగర్ మేరు టైలర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మేరు సంఘంలో నిర్వహించిన టైలర్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సాహించే విధంగా విశ్వకర్మ యోజన పథకం తీసుకురావడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా కుల వృత్తులు చేసుకునేవారికి చేయూతగా పని నైపుణ్యాన్ని పెంపొందించే శిక్షణ తరగలు మరియు శిక్షణ సమయంలో 500 ఉపకారవేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు, పనిముట్లు ఇతర పరికరాలకు ఎటువంటి పూచి కత్తు లేకుండా 2 లక్షల వరకు బ్యాంకులు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. టైలర్స్ పని చేసుకునే మేరు కులస్తులు ఎన్నో సమస్యలతో సతమతం అవుతున్నారని వాళ్ళ న్యాయపరమైన డిమాండ్లను అసెంబ్లీలో లేవనెత్తుతనని హామీ ఇచ్చారు.

**డిమాండ్స్**

- మేరు కులవృత్తులు చేసుకునే వారికీ ఉచిత కరెంటు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.
- మేరు కుల కార్పొరేషన్ ఏర్పాటుకు పరిమితం కాకుండా మేరు కుల సంఘం అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలి.
- మేరు కుల వృత్తులు చేసుకునే వారికీ ప్రభుత్వం చొరవ తీసుకోని 5 లక్షల ఇన్సూరెన్స్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేసారు.అలాగే 50 ఏళ్ళు పై బడిన మేరు సోదరులకు పెన్షన్ సదుపాయం కూడా కల్పించాలని అన్నారు.
- బట్టలు కుట్టే దర్జీ సోదరి, సోదరిమనులకు కుట్టు మిషన్లు ఉచితంగా అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వాలు చేపట్టి కుల వృత్తులు చేసుకునే వారికీ చేయూతనివ్వాలని అన్నారు. అంతర్జాతీయ టైలర్స్ డే సందర్భంగా కుల వృత్తి చేసుకునే వారికీ ధన్ పాల్ లక్ష్మి బాయ్ %d% విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5 కుట్టు మిషన్లు ఉచితంగా ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగ కిషన్, జిల్లా అధ్యక్షులు సోమా హనుమంతరావు, నగర అధ్యక్షులు దశరథమ్, స్థానిక కార్పొరేటర్ గడుగు రోహిత్, ఎర్రం సుధీర్, మేరు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ఘనంగా నేషనల్ సైన్స్ డే

## - అందరినీ ఆకట్టుకున్న విద్యార్థుల సైన్స్ ప్రాజెక్టులు

**సూర్య ,నాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని శ్రీ సాయి , కేరళ , స్టాండ్ ఫోర్డ్ ప్రైవేటు స్కూల్ లలో శుక్రవారం విద్యార్థులు నేషనల్ సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. నేషనల్ సైన్స్ డే ను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆయా ప్రైవేటు స్కూళ్లకు చెందిన విద్యార్థినీ ,విద్యార్థులు సైన్స్ లో ప్రావీణ్యం చాటుతూ వివిధ సైన్స్ ప్రాజెక్టులను రూపొందించి వాటిని ప్రదర్శించారు. ఆయా పాఠశాలల విద్యార్థులు చంద్రయాన్, మల్టీపర్పస్ డ్యామ్, మూమెంట్ అలారం ,మెట్రో సిటీ, సోలార్ సిస్టం, ఇండియా గేట్, తాజ్ మహల్ తదితర సైన్స్ ప్రాజెక్టులను స్వయంగా తయారు చేసి వాటిని ప్రదర్శించారు . వాటి ప్రాముఖ్యతల గురించి ప్రదర్శనను తిలకించడానికి విచ్చేసిన ప్రముఖులకు వివరంగా వివరించారు. పాఠశాలల విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రాజెక్టులు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి పాఠశాల ప్రిన్సిపాల్ ముహమ్మద్ రఫీ, కేరళ పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల జిమ్మీ, స్టాండ్ ఫోర్డ్ పాఠశాల ప్రిన్సిపాల్ సుశీల్ , విద్యార్థుల తల్లిదండ్రులు, నాయకులు , ఉపాధ్యాయులు ,తదితరులు పాల్గొన్నారు.



# మాక్లూర్ పీ.హెచ్.సీ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

గిరిజన సంక్షేమ బాలికల మినీ గురుకులాన్ని సందర్శించి, విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించారు.కొత్త బియ్యం కేటాయించడం వల్ల అన్నం కాస్తంత మెత్తగా అవుతోందని నిర్వాహకులు తెలుపగా,గురుకులానికి కేటాయించిన బియ్యం నాణ్యతను కలెక్టర్ తనిఖీ చేశారు.సంబంధిత అధికారులకు ఫోన్ చేసి నాణ్యమైన సన్నబియ్యం కేటాయించాలని ఆదేశించారు. స్టోర్ రూమ్ లో నిలువ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయలు,వంట నూనె ప్యాకెట్లు,పసుపు,కారంపొడి ప్యాకెట్లను,ఇతర సరుకులను పరిశీలించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు.నాణ్యతతో కూడిన పౌష్టిక ఆహారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట మాక్లూర్ డిప్యూటీ తహసీల్దార్ పద్మవతి,మెడికల్ ఆఫీసర్ సయ్యద్ అజ్మల్ నైమాన్,గురుకుల పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ విద్యారాణి, పాల్గొన్నారు.

# జనజీవన స్రవంతిలోకి ఇద్దరు మావో సభ్యులు లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి)

విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు పోలీస్ శాఖ ప్రజల పట్ల చూపిస్తున్న ఆదరణ పునరావాసం జనజీవన స్రవంతిలో కలిసి కుటుంబం కుటుంబ సభ్యులతో గడపాలని నిర్ణయించుకున్న ఇద్దరు మావోలు జిల్లా ఎస్పీ ముందు లొంగిపోయారు. మావోయిస్టు పార్టీలో చురుకుగా పని చేస్తున్న ఇద్దరు మావో సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల గ్రామానికి చెందిన గుర్రాల విజయకుమార్ అలియాస్ ఆకాష్, ఛత్తీస్గఢ్ రాష్ట్రానికి చెందిన బీజాపూర్ జిల్లాలో పుట్ల పల్లి గ్రామానికి చెందిన సోడి బాలకృష్ణ లొంగిపోయారని జిల్లా ఎస్పీ తెలిపారు. సిపిఐ మావోయిస్టు పార్టీ పతనం అంచున ఉందని ఛత్తీస్గఢ్ లో చూస్తున్న ఘటనలను చూసి పార్టీలో కొనసాగడం కష్టమని జనజీవన స్రవంతిలో కలిసి కుటుంబ సభ్యులతో జీవించాలని నిర్ణయించుకున్న ఇద్దరు సభ్యులు జిల్లా పోలీసుల ఆశ్రయించారు. ఛత్తీస్గఢ్ లో చాలామంది మీ లేషియా సభ్యుల సానుభూతిపరులు పార్టీని వదిలి ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నరని వీరి ద్వారా సమాచారం తెలిసిందన్నారు. వీరిద్దరూ సిపిఐ మావోయిస్టు దళ సభ్యులుగా పలు సంఘటనల్లో పాల్గొన్నట్లు తెలిపారు. ఇకపై తాము కూడా సాధారణ జీవితం గడపాలని ఉద్దేశంతో పోలీసులు ఎదుట లొంగిపోయిన మా వాళ్ల పట్ల చూపిస్తున్న ఆదరణ పునరావాస కార్యక్రమాల పట్ల ఆకర్షితులై తాము కూడా లొంగిపోతున్నామని వారు తెలిపారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దర్జీల దినోత్సవం సందర్భంగా పలు సమస్యలపై వినతి పత్రం

**సూర్య బిచ్కుంద**



బిచ్కుంద మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రపంచ దర్జీల దినోత్సవం సందర్భంగా పలు సమస్యలపై ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మేరు సంఘం బిచ్కుంద అధ్యక్షుడు వై. వెంకటేష్ వెనుకబడిన మేరు కులస్తుల అభ్యున్నతి కొరకు పలు సమస్యలు తీర్చాలంటూ వినతి పత్రం అందజేశారు. మేరు కులస్తులను బిసి–డి లోనుంచి బిసి–ఏ లో చేర్చాలని, మేరు కులవృత్తి టైలరింగ్ కార్మికులకు రెండు పడక గదుల ఇండ్లు మంజూరు చేయాలని, కులవృత్తి చేసుకునే ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రుణం అందించి 80 శాతం సబ్సిడీ కల్పించాలని, మేరు కుల సంఘం భవన నిర్మాణం కొరకు స్థలం మంజూరు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు ఏకరూప దుస్తులను కుట్టించే పనిని స్థానిక మేరు కార్మికులకు ఉపాధి కల్పించాలని, మేరు కులవృత్తిపై ఆధారపడి 50 సంవత్సరాలు పైబడిన వారికి 3000 రూపాయల పెన్షన్ అందించాలని,వ్యక్తిగత కుటుంబ జీవిత బీమా కల్పించాలని, వితంతువులకు ఇందిరమ్మ పెన్షన్ అందించాలి, అర్హులైన మేరు సంఘం కులస్తులందరికీ నూతన రేషన్ కార్డులను అందజేయాలి అని తమ డిమాండ్లను వినతి పత్రం ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెంకటేష్, కార్యదర్శి సింగెవర్ అనిల్,కోశాధికారి వై.విజయ్, ఉప అధ్యక్షులు టేక్మాల్ దయా నంద్,వై.శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**సూర్య మాక్లూర్**



మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని అదనపు కలెక్టర్ అంకిత్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. డార్మెటరీ,స్టోర్ రూమ్, కిచెన్, ప్లే గ్రౌండ్ తదితర వాటిని పరిశీలించారు.స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, ఇతర సరుకుల నాణ్యతను, విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఉపాధ్యాయుల రిజిష్టర్ పట్టికను,మెనూ పట్టికలో పొందుపర్చిన వాటికి అనుగుణంగానే ఆహార పదార్థాలు ఉన్నాయా అని తనిఖీ చేశారు.పాఠశాల నిర్వహణను పక్కాగా పర్యవేక్షించాలన్నారు. విద్యార్థినులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. మెనూ ప్రకారం ప్రతిరోజూ ఉడకబెట్టిన కోడిగుడ్లు అందిస్తున్నారా అని ఆరా తీశారు.భోజనం తయారు చేసేందుకు వినియోగించే ఆహార పదార్థాలు, సరుకులు, కూరగాయలు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వహకులకు సూచించారు.సరుకులను స్టీల్ డబ్బాలలో నిల్వ ఉంచి, తప్పనిసరిగా వాటికి మూతలు బిగించాలని, కూరగాయలు, ఇతర సరుకులను నేలపై ఉంచకూడదని హితవు పలికారు.విజయ కంపెనీ వంటనూనె,విజయ డైరీ పాలను వినియోగించాలని సూచించారు.నాసిరకమైన బియ్యం,ఇతర ఆహార పదార్థాలు,కూరగాయలు సరఫరా చేసిన సమయంలో అధికారులకు సమాచారం అందించాలన్నారు.విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని,క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు జరిపించాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ వెంట ఎంపీడీవో లక్ష్మారెడ్డి, ఎంపీఓ శ్రీనివాస్,ప్రత్యేక అధికారి స్రవంతి,కార్యదర్శి రాకేష్,కస్తూర్బా ఉపాధ్యాయ బృంద సభ్యులు, తదితరులు ఉన్నారు.









## రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్‌కు ఎంపికైన ఉపాధ్యాయుడు

**సూర్య- బిక్కనూర్**




మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్రం బోధిస్తున్న తమ్మల రాజు అనే ఉపాధ్యాయుడు రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ కు ఎంపికైనట్లు మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి చెప్పారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తమ్మల రాజు విజ్ఞాన శాస్త్రంలో విద్యార్థుల ప్రమాణాలు పెంచడానికి ఆచరించవలసిన వినూత్న పద్ధతులపై రూపొందించిన సెమినార్ పేపర్స్ ఎంపిక అయినట్లు, ఈ సందర్భంగా సెమినార్‌కు ఎంపికైన సైన్స్ ఉపాధ్యాయులు రాజును మండల నోడల్ అధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్,ఉపాధ్యాయులు అభినందించారు.కావడం పట్ల ఉపాధ్యాయులు అభినందించారు.

## విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

**- కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శోభ రాణి**

**సూర్య,లింగంపేట్**



విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి అన్నారు.ఆమె శుక్రవారం లింగంపేట్ మండలంలోని బాలిక ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నా రు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతు ఫిబ్రవరి 28వ తేదీ నా నోబెల్ గ్రహీత సర్ సి.వి రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగా ప్రతి సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సైన్స్ నిత్య జీవితానికి ముడిపడి ఉందని తెలిపారు. మూఢనమ్మకాలకు చోటు ఇవ్వకుండా విద్యార్థులు ఇతరులకు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు 48 ప్రదర్శనలను ప్రదర్శించడం జరిగింది.భౌతిక రసాయన శాస్త్రా లకు సంబంధించిన 36 జీవశాస్త్రం సంబంధించిన 12 ప్రదర్శనలను విద్యార్థులు ఆసక్తిగా ప్రదర్శించారు. ఆటపాటలతో,ఉపన్యాసాలతో సైన్స్ యొక్క ప్రాధాన్యతను తెలిపే విధంగా ప్రదర్శనలు నిర్వహించిన విద్యా ర్థులను ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యా యులు నిర్మల,సరిత, ప్రసన్న,సిఆర్పి సత్యనారాయణ, ఉపాధ్యాయురాలు,విద్యార్థులు పాల్గొన్నారు.

## భవానీపేట్ గ్రామంలో అన్నదాన కార్యక్రమం

**సూర్య రాజంపేట**



పాల్వంచ మండలంలోని భవానిపేట గ్రామంలో శుక్రవారం మహా శివరాత్రి సందర్భంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో గ్రామస్తులు. నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ శివాలయంలో ప్రతి మహాశివరాత్రి తర్వాత అన్నదాన కార్యక్రమం ప్రతి ఏటా నిర్వహిస్తూ వస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో కూడా పాల్గొంటారని తెలిపారు.

## సన్ వే పాఠశాలలో ఆకట్టుకున్న సైన్స్ మేళా

**సూర్య బీర్కూర్**



బీర్కూర్ మండల కేంద్రంలోని శుక్రవారం రోజు సీవీ రామన్ జయంతి సందర్భంగా సైన్స్ మేళాను నిర్వహించారు. ఈ నిర్వహణలో ప్రైవేటు మరియు జ్యోతిబాపూలే పాఠశాల విద్యార్థులు వారు చేసినటువంటి వైజ్ఞానిక మరియు సాంకేతిక ప్రదర్శనను పరికరాలతో తయారుచేసి దాని ఉపయోగాలను తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ శేఖర్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా పాఠశాల విద్యార్థులు సైన్స్ మేళాలో వారు తయారు చేసనటువంటి పరికరాలను సందర్శనకు ఉంచి విద్యార్థులకు వివరిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగ పరమేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కల్లు దుకాణాల యజమానులు పోలీస్ నిబంధనలను పాటించాలి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని 18 గ్రామాల కల్లు దుకాణాల యజమానులు పోలీస్ నిబంధనలను పాటించాలని, ప్రతి దుకాణంలో ఆరు సిసి కెమెరాలను బిగించాలని ఎస్సై ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో 18 గ్రామాల కల్లు ముస్తేదారుల, అమ్మకపుదారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు బిగించుకోవాలని, 18 సంవత్సరాలు నిండని వారిని కల్లు కాంపౌండ్ లోకి రానీయవద్దని, వారికి కల్లు విక్రయించరాదని సూచించారు. జిల్లా పోలీస్ శాఖ ఆదేశాలను కచ్చితంగా పాటించాలని మండల గౌడ సంఘ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు సిద్ధ గౌడ్, ప్రవీణ్ గౌడ్, అంజా గౌడ్, అనంత్ గౌడ్, మండలంలోని అన్ని గ్రామాల ముస్తేదారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని మోతే గ్రామంలో ఉపాధి హామీ పనులను ఎంపీడీవో నరేష్ పరిశీలించారు. ఆయన శుక్రవారం మోతే గ్రామాన్ని సందర్శించి ఉపాధి హామీ పనులు చేపడుతున్న కూలీల వద్దకు వెళ్లి హాజరు చూసి కూలితో ముచ్చటించారు.ఉపాధి కూలీలు ఎండలకు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## తైక్వాండో పోటీలకు - జిల్లా క్రీడాకారులు

**సూర్య మోపాల్**



రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు నిజామాబాద్ జిల్లా క్రీడాకారులను ఎంపిక చేసినట్లు జిల్లా అసో సియేషన్ కార్యదర్శి మనోజ్ కుమార్ తెలిపారు. నాగరంలోని బస్వా గార్డెన్‌లో శుక్రవారం ఎంపికలు నిర్వహించారు. రాష్ట్ర స్థాయి పోటీలు మార్చ్ 1,2 వ తేదీన హైదరాబాద్‌లోని కోట్ల విజయ్ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరగనున్నాయి. జిల్లా నుంచి 40 మంది క్రీడాకారులు ఎంపికయ్యారు.

## పీజీ మూడవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలు విడుదల

**- తెవి వి పరీక్షల నియంత్రణ అధికారి సంపత్ కుమార్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) జనవరి-25 నిర్వహించిన పీజీ మూడో సెమిస్టర్ (రెగ్యులర్)పరీక్ష ఫలితాలను శుక్రవారం తెవివి పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కే.సంపత్ కుమార్, ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. విజయ్ కుమార్ ఫలితాలను ప్రకటించారు.కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కె.కిష్టయ్య పీజీలోని ఎనిమిది కోర్సుల్లో పరీక్ష నిర్వహించగా ఆంగ్లం, రాజనీతి శాస్త్రం, వాణిజ్యశాస్త్రంలో నూరు శాతం, తెలుగు, సోషల్ వర్క్, బోటనీ, ఫిజిక్స్, రసాయనశాస్త్రం లో 91 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అదనపు పరీక్షల నియంత్రణ అధికారి ఎన్. రాములు, ఏ.రాజేందర్ తదితరులుపాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేల

**సూర్య,లింగంపేట్**



విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాటలు బోధించారు.శుక్రవారం లింగంపేట మండలంలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ స్కూల్ సజ్జన్నపల్లి పాఠశాలలో జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం పురస్కరించుకొని స్వయంపాలన దినోత్సవంలో నిర్వహించారు. అందులో భాగంగా 8 వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులై ఒకటి నుండి ఏడో తరగతి విద్యార్థులకు పాఠాలు బోధించారు.పిల్లలకు బెస్ట్ పార్టిసిపేట్ చేసిన విద్యార్థులైన ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శెట్పల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వసుధ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్తులో ఉపాధ్యాయ వృత్తిపై అవగాహన విద్యార్థుల పరిజ్ఞాన్ని వెలికి తీయని కోసం స్వయంపాలన దినోత్సవం నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు సాయన్న, ఉపాధ్యాయులు పారు, రవి, సత్యం,సమత, పీఈటీ సంగమేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.



## నాగేశ్వర ఆలయానికి పూజా సామాగ్రి వితరణ

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలోని నాగేశ్వర ఆలయానికి శుక్రవారం మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు గౌరీశెట్టి రమేష్ గుప్తా ఇత్తడి పూజా సామాగ్రిని అమ్మవారికి వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పురం రాజమౌళి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వద్దుగా కృషి చేసిన రమేష్ గుప్తను ఆదర్శంగా తీసుకొని, ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ్యులు చీకోటి నాగభూషణం గుప్తా, రిటైర్డ్ విద్యుత్ ఉద్యోగి లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సభ్యత్వ నమోదు కార్యక్రమం..!

## - ఎల్లారెడ్డి అధ్యక్షులు మార్గు సాయి బాబా

**సూర్య, ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలం లోని అడవి లింగాల గ్రామ భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం ను శుక్ర వారం ఎల్లారెడ్డి మండల కమిటీ అధ్యక్షులు మార్గు సాయి బాబా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత ూ ఎల్లారెడ్డి మండలంలోని నిజమైన భవన నిర్మాణ కార్మికులు ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని మండలంలోని ఎంతమంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారో, వారందరికీ ఈ సభ్యత్వం వస్తుందన్నారు దీనివల్ల భవన నిర్మాణ కార్మిక లేబర్ కార్డులు ఎన్నున్నాయో, తెలుస్తా యన్నారు కార్డులు ఉంటేనే నిజమైన



కార్మికులుగా గుర్తించబడతా రు ,పనిచేసే వారికే లేబర్ కార్డు పనిచేసే వారికే సభ్యత్వం, పనిచేసే వారికీ సంఘంలో పదవి అని సంఘ సభ్యుల తో కలిసి నిర్ణయించారు, కార్మికులు ప్రమాదంగా చనిపోతే 10 లక్షలు. సాధారణంగా చనిపోతే 5 లక్షలు. పెండ్లి కానుక డెలివరీ కి 1, లక్ష. 55 సంవత్సరాలు నిండిన కార్మికునికి 5000 పింఛన్. ఆన్లైన్ సభ్యత్వం జీవితకాలం కొనసాగాలి అని. తెలంగాణ ప్రభుత్వం కు డిమాండ్ చేశారు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే లేబర్ కార్డు ఎంపిక పై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని సభ్యులు మండిపడ్డారు బోగస్ కార్డులు తయారు చేసే వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో అడవి లింగల్ గ్రామ భవన నిర్మాణ కార్మికులు వడ్డే రాజేందర్. పందింటి సాయిలు. మార్గం రవీందర్ ,పిట్ల సంగమేశ్వర్. మార్గం పోచయ్య. ఎరుకల ప్రకాష్. వడ్డే రమేష్. సెంట్రింగ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని మోతే గ్రామంలో ఉపాధి హామీ పనులను ఎంపీడీవో నరేష్ పరిశీలించారు. ఆయన శుక్రవారం మోతే గ్రామాన్ని సందర్శించి ఉపాధి హామీ పనులు చేపడుతున్న కూలీల వద్దకు వెళ్లి హాజరు చూసి కూలితో ముచ్చటించారు.ఉపాధి కూలీలు ఎండలకు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.వీరి వెంట ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు సరిచెంద్ కూలీలు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ కు ఎంపికైన ఉపాధ్యాయుడు

**సూర్య- బిక్కనూర్**




మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్రం బోధిస్తున్న తమ్మల రాజు అనే ఉపాధ్యాయుడు రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ కు ఎంపికైనట్లు మండల విద్యా వనరుల అధికారి రాజా గంగారెడ్డి చెప్పారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ తమ్మల రాజు విజ్ఞాన శాస్త్రంలో విద్యార్థుల ప్రమాణాలు పెంచడానికి ఆచరించవలసిన వినూత్న పద్ధతులపై రూపొందించిన సెమినార్ పేపర్స్ ఎంపిక అయినట్లు,ఈ సందర్భంగా సెమినార్ కు ఎంపికైన సైన్స్ ఉపాధ్యాయులు రాజు ను మండల నోడల్ అధికారి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్, ఉపాధ్యాయులు అభినందించారు. కావడం పట్ల ఉపాధ్యాయులు అభినందించారు

## ట్రాఫిక్ ఇబ్బందులు కలిగించవద్దు

**సూర్య,భీమ్‌గల్:**



భీమ్‌గల్ బస్టాండ్ లో తోపుడు బండ్ల మీద పండ్లు, కూరగాయలు విక్రయించే వ్యాపారులతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని సర్వసమాజ్ కమిటీ అధ్యక్షులు నీలం రవి అన్నారు. శుక్రవారం ఎస్సై మహేష్ తో కలిసి సర్వసమాజ్ కమిటీ హాల్ లో తోపుడు బండ్ల వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేశారు. బస్టాండ్ లో పండ్ల వ్యాపారులతో ట్రాఫిక్ ఇబ్బందులు వస్తున్నాయని వచ్చిన ఫిర్యాదుల మేరకు ప్రధాన వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యను వివరించారు.కొందరు పండ్లు విక్రయించే వారు మహిళలతో అసభ్యకరంగా వ్యవహరిస్తున్నట్లు దృష్టికి వచ్చిందని, అలాంటి వ్యాపారులు తీరు మార్చుకోవాలని సూచించారు. తోపుడు బండ్ల కొరకు సర్వసమాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక స్థలం ఏర్పాటు చేస్తామని సూచించారు. పండ్లు విక్రయించే తోపుడు బండ్ల ను ఒకే చోట ఉంచేందుకు ఏర్పాటు చేస్తామని, అందుకు వ్యాపారులు సైతం సహకరించాలని సూచించారు. రంజాన్ మాసం ఉన్నందున నెల రోజుల వరకు అవకాశం ఇవ్వాలని పండ్ల వ్యాపారులు కమిటీ ని కోరారు. వ్యాపారుల వినతి మేరకు నెల పాటు అవకాశం కల్పించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని కమిటీ సభ్యులు సూచించారు. నెల వరకు అవకాశం ఇచ్చినప్పటికి ట్రాఫిక్ అంతరాయం కల్పించకుండా వ్యాపారాలు చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశం లో కమిటీ సభ్యులు, పండ్ల వ్యాపారులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా సైన్స్ డే

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శు క్రవారం సైన్స్ దినోత్సవం ను పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల ప్రాజెక్టులను తయారుచేసి ప్రదర్శించారు, ఈ సైన్స్ డే గురించి సాహిత్య విభాగ అధిపతి డాక్టర్ వి శంకరయ్య విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు, ఆయన మాట్లాడుతూ విజ్ఞాన రంగంలో ఉన్న గొప్పతనాన్ని వివరించి ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు పరిశోధన పరంగా మొగ్గు చూపాలని తెలియజేశారు . అదేవిధంగా ప్రాజెక్టుల విజేతలుగా నిలిచిన వారిని అభినందించారు . ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం చంద్రకాంత్, టీఎస్ కేసీ ఇన్చార్జ్ అధ్యాపకులు శివకుమార్, సైన్స్ ఇంచార్జ్ డాక్టర్ బి అరుణ్ కుమార్, నాగనిక, ప్రభాకర్ రావు,డాక్టర్ గంగారెడ్డి, డాక్టర్ సిద్ధిరాజు, చంద్రకాంత్, శశిధర్, రాణి, మోహిన్, సురేష్ రెడ్డి సంగీత, కిరణ్ కుమార్,స్వప్న,దశరథ్ మహమూద్ తో పాటు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం

**సూర్య, మాక్లూర్**



మహిళ అదృశ్యమైన ఘటన చోటుచేసు కుంది. మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం మండల ంలోని చిక్లీ గ్రామానికి చెందిన కారం సుజాత గత నెల 15 వ,తేదీన భర్తతో చిన్నపాటి గొడవ పడి ఇంటి నుండి వెళ్లిపోయింది.తిరిగి ఇంటికి రాకపోవడంతో భర్త కారం నవీన్ బంధువులు, స్నేహితుల వద్ద ఆరా తీసిన ఆచూకీ లభించలేదు.భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## తాండూర్ కిచ్చన్నపేట సొసైటీ సీఈవో సేవలు మరవలేనివి.

**సూర్య , నాగిరెడ్డిపేట్**



నాగిరెడ్డిపేట్ మండలంలోని తాండూ రు కిచ్చన్నపేట పిఏసిఎస్ సీఈవో జైపాల్ రెడ్డి సొసైటీ పరిధి గ్రామాల రైతులకు అందించిన సేవలు మరువ లేనివని తాండూర్ కిచ్చన్నపేట సొసైటీ అధ్యక్షుడు ఆకిడి గంగారెడ్డి తెలిపారు. సొసైటీ సీఈవో జైపాల్ రెడ్డి శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని బంజార గ్రామం వద్ద గల ఫంక్షన్ హాల్ లో ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు గంగారెడ్డి మాట్లాడుతూ సొసైటీ పరిధిలోని గ్రామాల రైతులకు సీఈవో జైపాల్ రెడ్డి అందుబాటులో ఉంటూ వారికి ఎంతో సేవలందించారని ఆయన తెలిపారు. సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసే ధాన్యం కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహించి, సకాలంలో రైతుల ఖాతాల్లో డబ్బులు పడేలా ఆయన కృషి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ చేస్తున్న సీఈవో జైపాల్ రెడ్డికి ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్, పలువురు నాయకులు శాలువలతో, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జనార్దన్ గౌడ్, డిసివో రామ్మోహన్, ఏజీఎం లింబాద్రి, కామారెడ్డి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ సంపత్ గౌడ్, ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, నాగిరెడ్డిపేట మాజీ జడ్పీటీసీలు మనోహర్ రెడ్డి, నారాయణ, నాగిరెడ్డిపేట మాజీ ఎంపీపీ రాజ్ దాస్, మాల్తుమ్మెద సొసైటీ అధ్యక్షుడు నర్సింలు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్, నాగిరెడ్డి పేట్, లింగంపేట ,ఎల్లారెడ్డి , తదితర మండలాల నాయకులు, రైతులు, సొసైటీల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కిడ్స్ పాఠశాలలో ఘనంగా నేషనల్ సైన్స్ డే

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఆర్కిడ్స్ పాఠశాలలో శు క్రవారం రోజున సైన్స్ లో మొదటి నోబెల్ బహుమతి గ్రహీత "డా.సార్ సి.వి.రామన్" భౌతిక శాస్త్రం రంగంలో "రామన్ ఎఫెక్ట్" కనుగొన్న సందర్భంగా ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులు తమ ఉత్సాహంతో ప్రయోగశాల గదిలో భౌతిక, రసాయన, జీవ శాస్త్రాలకు మరియు రోబోటిక్ సంబంధించిన ప్రయోగాలు 100కు పైగా చేసి అందరిని అబ్బుర పరిచారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ %ం% ప్రిన్సిపాల్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సైన్స్ అనేది మానవ జీవన మనుగడకు తోడ్పడుతుందని, అలాగే మన నిత్యజీవితంలో ఉపయోగించే పరికరాలు పట్ల పరిశోధన చేయాలని, విద్యార్థి దశ నుండే ఆలోచించడం మొదలుపెడితే భవిష్యత్తులో సైన్స్ పరంగా చాలా అవకాశాలు లభిస్తాయని సూచించారు. అలాగే రోబోటిక్ సంబంధించిన "స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్"లో పాల్గొన్న విద్యార్థిని- విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ %ం% ప్రిన్సిపాల్ గోవర్ధన్ రెడ్డి, ఆర్కే గ్రూప్ ఆఫ్ సీఈవో ఎం జైపాల్ రెడ్డి, డైరెక్టర్ సదాశివరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ భూలక్ష్మి గారు, అకాడమిక్ ఇంచార్జ్ వసంత గారు, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు..

**సూర్య- నవీపేట్:**



జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాగేపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. విద్యార్థులు చేసిన అనేక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఇందిర మాట్లాడుతూ. రామన్ ఎఫెక్ట్ పరిశోధన ఫలితాన్ని ధ్రువీకరించిన సందర్భంగా ఏటా ఫిబ్రవరి 28న సైన్స్ డే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు విజ్ఞానన్ని, సైన్స్ పట్ల ఆసక్తి పెంచేందుకు సైన్స్ డే ఎంతగానో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు విభిన్నమైన శాస్త్రీయ మోడల్లను ప్రదర్శించారు. విద్యార్థుల సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథం అభివృద్ధి చెందేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో అవసరమని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన డిసిహెచ్ఎస్..

**సూర్య-నవీపేట్**



మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రుల సర్వీసెస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ శు క్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో డెలివరీ, ఓపి, ఐపి రికార్డులను పరిశీలించి వైద్య సేవలు ఎలా అందుతున్నాయని రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, పరిశుభ్రతను పాటించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆయన వెంట డిప్యూటీ డి ఎం హెచ్ ఓ తుకారాం రాథోడ్, వైద్యాధికారిని కావ్య మరియు వైద్య సిబ్బంది ఉన్నారు.

## తాగు నీటి కోసం రోడ్డు ఎక్కిన మహిళలు

**సూర్య, మోపాల్**



నిజామాబాద్ నగరంలో వేసవి ప్రారంభం కాకా ముందే తాగు నీటి ఇక్కట్లు మొదలు అయ్యాయి. నీటి కోసం ప్రజలు పలు చోట్ల రోడ్డు ఎక్కుతున్నారు. శుక్రవారం ఉదయం నిజామాబాద్ నగర శివారులోని సారంగాపూర్ లో మహిళలు తాగునీటి కోసం రాస్తా రోకో నిర్వహించారు. ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. తాగు నీటికి తీవ్ర ఇబందులు పడుతున్న అధికారులు పట్టించు కోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి మున్సిపల్ నీళ్లు రావడం లేదని వివరించారు. కనీసం ట్యాంకర్ల ద్వారా అయినా నీటిని సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే తాగు నీటిని అందించేందుకు శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు.

# గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

## - సెలబస్ పై విద్యార్థులను ప్రశ్నలు అడిగిన కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం
## - వసతి గృహంలో కలెక్టర్ బస

సూర్య- బిక్కనూర్

మండల కేంద్ర శివారులో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల భోజనశాలను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి హాస్టల్లో కలెక్టర్ సహపంక్తి భోజనం చేశారు. భోజనం తర్వాత విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా



విద్యార్థులకు పలు ప్రశ్నలను సంధించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు చక్కగా చదువుకొని తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చి ఉన్నత శిఖరాలకు ఎదగాలని చెప్పారు. అనంతరం గురుకుల కళాశాల, పాఠశాల ఆవరణలో పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ప్రస్తుతం వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు సరైన వసతులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉంటే తనతో చెప్పాలని అడిగారు. దీంతో విద్యార్థులు తమకు పాఠశాలలో, వసతి గృహంలో ఎలాంటి సమస్యలు లేవని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి రాత్రి వసతి గృహంలోనే కలెక్టర్ బస చేశారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారిని రజిత, ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజు కిరణ్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ రఘు, అధ్యాపకులు, వసతి గృహ నిర్వాహకులు, విద్యార్థులు ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్.

సూర్య ఎల్లారెడ్డి



ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామానికి చెందిన చీకుల సైదులు తండ్రి చీకుల నర్సింలు గురువారం , అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ,వెల్లుట్ల సంతోష్ కుమార్ సైదులు కుటుంబాన్ని శుక్ర వారం పరామర్శించి, కుటుంబానికి ధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతి చెందిన చీకుల నర్సింలు పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు. వెల్లుట్ల సంతోష్ కుమార్ తో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు యామ రాజయ్య, ఒల్లం భూమయ్య, నర్స శంకర్, ఒల్లం ప్రకాష్ తదితరులున్నారు.



## అరుణ్ ఐస్ క్రీమ్ పార్లర్ ను - సీజ్ చేసిన మున్సిపల్ అధికారులు.

సూర్య మోపాల్

నిజామాబాద్ నగరంలోని అరుణ్ ఐస్ క్రీమ్ పార్లర్ ను మున్సిపల్ అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. వినాయక నగర్ లో గల అరుణ్ ఐస్ క్రీమ్ షాప్ యాజమాని కొన్నేళ్లుగా ఆస్తి పన్ను కట్టడం లేదు. దింతో మున్సి పల్ కమిషనర్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు శుక్రవారం ఉదయం దుకాణానికి వెళ్లి బకాయిలు చెల్లించాలని చూపించారు. దుకాణ య జ మాని తనకు కొంత సమయం కావాలని కోరగా అధికారులు సీజ్ చేశారు.

## పల్లె ప్రకృతి వనం..కళావిహీనం

సూర్య మాక్లూర్

అధికారుల పట్టింపులేని తనంతో మాక్లూర్ మండలం చిక్లీ గ్రామ పల్లె ప్రకృతి వనం ఆనవాళ్లు కోల్పోయి అధ్వానంగా మారింది.ఒకప్పుడు ఆహ్లాదకరంగా ఉన్న ప్రకృతి వనం ప్రస్తుతం కళావిహీనంగా మారింది.పూలు,పండ్ల మొక్కలు ఎండిపోయాయి.వాకింగ్ ట్రాక్ పై మందు బాటిళ్లు దర్శనమిస్తున్నాయి.చుట్టూ ఉన్న కంచె వంగిపోయిన,లక్షలాది రూపాయల ప్రజాధనం వృధా అవుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడని స్థానికులు మండిపడుతున్నారు.





## పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి
## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

పదవ తరగతి వార్షిక పరీక్షలు మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్టుమెంటు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12-30 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 54 కేంద్రాల్లో 12,579 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష హాలులోకి విద్యార్థులను నిశిత పరిశీలన చేసి కేంద్రంలోకి పంపించాలని తెలిపారు. పరీక్ష హాలులోకి ఎలక్ట్రానిక్ గూడ్స్, గడియారాలు అనుమతించడం జరుగదని తెలిపారు. బయటి వ్యక్తులు ఎవరు కూడా పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని తెలిపారు. పరీక్ష ప్రశ్న పత్రాలను పోలీసు స్టేషన్ నుండి సరఫరా చేయడం జరుగుతుందని, కేంద్రాల్లో సూపరింటెండెంట్ గదిలో ఏర్పాటు చేసిన సి సి టివి ముందు ప్రశ్న పత్రాలను ఓపెన్ చేయాలని తెలిపారు. పరీక్షల నిర్వహణ అనంతరం ఏరోజుకారోజు జవాబు పత్రాలను పోస్టాఫీసుకు పంపించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారి రాజు, పరీక్షల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రికార్డులలో తప్పనిసరిగా నమోదు చేయాలి

సూర్య రెంజల్



అంగన్వాడి కేంద్ర పరిధిలోని వివరాలన్నిటిని రికార్డులలో తప్పనిసరిగా నమోదు చేయాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సౌజన్య సూచించారు. శుక్రవారం రెంజల్ మండలంలోని వీరన్న గుట్ట అంగన్వాడి ఆవరణలో మండల సెక్టర్ మీటింగ్ ను ఏర్పాటు చేశారు. అంగన్వాడి కేంద్రంలోని చిన్నారుల బరువు సూచికలను ఎప్పటికప్పుడు రికార్డులు నమోదు చేయాలని, గర్భిణీ, బాలింతలకు అందించే పోషక ఆహార పదార్థాల వివరాలను కూడా నమోదు చేయాలన్నారు.రికార్డులతో పాటు, మొబైల్ యాప్ లో కూడా వివరాలన్నిటిని పొందుపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గోదావరి వైపు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

సూర్య రెంజల్



మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నది వైపు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ.సాయన్న సూచించారు. నేడు అనగా శనివారం రోజున మహారాష్ట్ర- తెలంగాణ ఇరు రాష్ట్రాల ఒప్పందం మేరకు బాబ్లీ గేట్లను ఎత్తి నీటిని విడుదల చేయడం జరుగుతుంది. గోదావరి నది వైపు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సూచించారు. గేట్లను ఎత్తివేయడంతో ఎగువ ప్రాంతం నుండి భారీ ఎత్తున వరద నీరు నదిలోకి ప్రవహిస్తుంది. చేపల వేటకు వెళ్లే వారు, భక్తులు, ప్రజలు గోదావరి వైపు వెళ్లకుండా ఉండాలని కోరారు. మండల రెవెన్యూ అధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, పోలీస్ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.



## కస్తూర్బా పాఠశాలలో ఘనంగా సైన్స్ సంబరాలు

సూర్య బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఘనంగా సైన్స్ సంబరాలు జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రత్యేక అధికారిని భవాని, సైన్స్ ఉపాధ్యాయురాలు రష్మీ అలేఖ్య మరియు పాఠశాల టీచర్ సిబ్బంది పాల్గొన్నారు.



## రాజ్యాధికార సేవా సమితి జిల్లా అధ్యక్షురాలిగా దేవర లక్ష్మి నియామకం

సూర్య- బిక్కనూర్

మండల కేంద్రానికి చెందిన దేవర లక్ష్మిని రాజ్యాధికార సేవా సమితి జిల్లా అధ్యక్షురాలిగా నియమిస్తూ శుక్రవారం నియామక పత్రాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాస రాజేశ్వర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్లు చట్టబద్ధత చేయాలని, రాష్ట్రంలో చేపట్టిన విధంగా దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ అధ్యక్షురాలు భారతి ఉన్నారు

## వన్నెల్ బీ లో స్పెషల్ డ్రైవ్ టాక్స్ కలెక్షన్ నిర్వహణ

సూర్య బాల్కొండ:

బాల్కొండ మండలం వన్నెల్ బి గ్రామంలో టాక్స్ కలెక్షన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.. ఎంపీఓ గంగా మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు ,ఎంపీఓ గంగమోహన్ మాట్లాడుతు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఇంటి పన్ను కట్టి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.వారి తో గ్రామ కార్యదర్శి రాజ శేఖర్, కారోబార్ భూషణ్, కార్యదర్శుల బృందం పాల్గొన్నారు.

